మినీకథ

# ఆడపడుచు

విపంచి



వాడిన్ని బలవంతంగా వదిలించుకొని. క్లాస్‌రూమ్‌వైపు నడిచాను.

* * *

రెండురోజులు గడిచాయి.

వేడి ఉధృతమైంది. కాలేజీలోని ప్రతి క్లాసులోనూ చైతన్యం సర్వత్రా వెల్లివిరిసింది.

జూనియర్ ఇంటర్మీడియెట్ క్లాసులనుంచి ఫైనల్ డిగ్రీవరకూ నా 'ఏజంట్ల'ని నియమించుకొన్నాను.

గోపీ కూడా ఏం తక్కువ తినకుండా ప్రచారం చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల భోగట్టా.

నిద్ర కరువైంది.

రాత్రింబవళ్ళు ఎలక్షన్ల హడావుడి మీద తిరగసాగాను.

గెలుపా, ఓటమా అనేది మా క్లాస్‌మేట్స్ మీద ఆధారపడి వుంది.

మా క్లాస్‌లో మగవాళ్ళు యాభై మంది చెరో పాతికగా చీలిపోయారు.

పాతిక మగ వోట్లు నాకు పడటం గ్యారంటీ. ఇక మిగిలింది ఆడవోట్లు.

ఆడవాళ్ళు మా క్లాస్‌లో మహా వుంటే పదిమంది వుంటారు.

సామాన్యంగా ఆడవాళ్ళందరిది చాలా చిత్రమైన మనస్తత్వం. కొంచెం ఠీవిని చలాయించే అమ్మాయి మాటని పాటిస్తారు మిగిలిన వాళ్ళంతా.

మా క్లాస్‌లో అలా ఠీవిని చలాయించే అమ్మాయి క్షేమ.

ఆ "క్షేమ"ను ఎలాగైనా మా వైపుకి తిప్పుకోగలిగితే విజయం నాదే! అదృష్టం నా వైపుండి. విజయాన్ని కలిగించే ఆ అవకాశాన్ని అంత త్వరగా తెప్పిస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు.

కానీ అవకాశం వచ్చింది.

ఆగస్టు 11. రెండవ శనివారం- రాఖీ పూర్ణిమ.

"ఎక్స్‌క్యూజ్ మీ మిస్ క్షేమ!" ఆ అమ్మాయి దగ్గరికెళ్ళి చిరునవ్వు నవ్వుతూ అన్నాను.

నా వైపు తలతిప్పి. ఏమిటన్నట్లుగా చూసింది క్షేమ.

"నా పేరు గోపాలకృష్ణుడు కాదు. ఆడపిల్లల్ని ఏడిపించటం మా అభిమతంకాదు. స్త్రీలని సొంత సోదరీమణుల్లాచూసుకోవడానిని నేను గౌరవిస్తాను. అందుకే.... అందుకే" కొంచెం ఆవేశం తెచ్చుకొని చెప్పాను. ఈ పవిత్రమైన పూర్ణిమరోజు నిన్ను నా చెల్లెలుగా భావించి రక్షాబంధన్ కడుతున్నాను. ఇకనుంచి నువ్వు మా ఆడబడుచువమ్మా!" అంటూ క్షేమకి రాఖీ కట్టేశాను.

మా ముఠా వాళ్ళందరూ యధావిధిగా చప్పట్లుకొట్టి. ఈలలేసి. గోలచేశారు.

సోమవారంనాడు పోలింగ్.

ఆదివారంనాడు నిశ్చింతగా నిద్రపోయాను- గెలుపు నాదే అవుతుందని.

సోమవారం సాయంత్రానికి....

కత్తివేటుకి రక్తపుచుక్క లేకుండాపోయింది నా ముఖాన. చాలా చిత్తుగా దారుణంగా వోడిపోయాను. పదివోట్ల తేడాతో. ఒక్క అమ్మాయీ నాకు వోటెయ్యలేదు.

"మహాబుద్ధిమంతుడిగా, ప్రసాదుడు మంచి బాలుడి"గా పేరు తెచ్చుకున్నననొదిలేసి."ఆ ఆ."గా పేరుతెచ్చుకున్న గోపీ గాడికెందుకేసారు వోట్లు?

ఎందుకేసారో చాలా ఆలస్యంగా తెలిసింది నాకు.

ఆచారి నెత్తీ నోరూ బాదుకొంటూ చెప్పాడు "నీ కొంపకు నువ్వే నిప్పెట్టుకొన్నావు గద, గురువా?"

"అయ్యో! నువ్వా ఒక్క తప్పుడు పని చెయ్యకుండా వుంటే. గెలుపు మనదయ్యి వుండేదికదరా"

క్షేమకి రాఖీ కట్టావు- "ఆడపడుచం"టే వోట్లేసేస్తారని. అదే మన కొంప ముంచింది,

ఆ క్షేమ నిన్ను ప్రేమిస్తుందట. నువ్విలా రాఖీ కట్టేసరికి....?"

*